COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 09.08.2015
విజయవాడ

# ప్రత్యేక హోదాకై 11న జరిగే బంద్‌కు సి.పి.యం. సంఘీభావం

రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంటు వేదికపై ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాష్ట్ర ఆర్థిక లోటు పూడ్చడానికి సహాయం ఇతర అనేక హామీలు ప్రకటించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మాట తప్పింది. ప్రత్యేక హోదా ఏరాష్ట్రాలకు ఇవ్వమని పార్లమెంటు వేదికపై ప్రకటించింది. కేంద్రంలో భాగస్వామిగా వున్న తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసగిస్తూ మాట్లాడుతుంది. తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రంపై అఖిలపక్షాల మద్దతు తీసుకొని ఒత్తిడి తేవడంలో వైఫల్యం చెందింది.

బిజెపి, తెలుగుదేశం పార్టీల వైఖరి రాష్ట్ర అభివృద్ధికి తీవ్ర నష్టం కలుగజేస్తుంది. ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజి తదితరాల కోసం ఈ నెల 11న జరిగే బంద్‌కు సిపియం సంఘీభావాన్ని తెలియజేస్తుంది.

ప్రత్యేక హోదాకోసం తిరుపతిలో ఆత్మాహుతి చేసుకున్న శ్రీ బెంగుళూరి మునికామకోటి మరణానికి ప్రఘాఢ సంతాపాన్ని తెలియజేస్తుంది. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతుంది. పోరాటాల ద్వారానే హక్కులు సాధించాలని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి